# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప గురువారం 30 నవంబర్ 2023


### సైక్లోన్ పై అధికారులందరూ

# అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు



కడప, నవంబర్ 29: సైక్లోన్ ప్రభావం తో రానున్న మూడు నాలుగు రోజుల్లో జిల్లాలో అధిక వర్షాలు పడనున్నాయని దీనిపై అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను కలెక్టర్ వి విజయరామరాజు ఆదేశించారు.బుధవారం ఆర్డీవో లు, సీఎస్ ఓ,వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో స్థానిక కలెక్టరేట్ చాంబర్లో సైక్లోన్ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష,డిఆర్వో గంగాధర్ గౌడ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తుపాను గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రానున్న మూడు నాలుగు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కూడిన భారీ వర్షాలు కురుస్తాయని... అధికారులతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులందరికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని తెలిపారు.ఎం ఎస్ ఓ లు సి ఎస్ ఓ లు వారికి కేటాయించిన మండల్లాలోనే వుంటూ పర్యవేక్షించాలన్నారు.పట్టణాల్లో, మండలాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామాలలో ముందస్తు చర్యలో భాగంగా పశు జాతిని కాపాడుకునే చర్యలు చేపట్టాలన్నారు.చెరువుల గట్లు తెగిపోకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు ప్రజలకు రైతులకు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కడప,బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్ డి ఓ లు మధుసూదన్, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, డ్వామా పిడి యధు భూషన్ రెడ్డి, డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్,జిల్లా అగ్రికల్చర్ జేడి నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ అధికారి శారదమ్మ, డి.ఐ.పీ.ఆర్ ఓ వేణు గోపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో వైసీపీ అధికారమే ప్రధాన లక్ష్యంగా కషిచేద్దాం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



నవంబరు 29 ప్రభాతవార్తః 2024 ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకివచ్చేందుకు కషిచేద్దామని కార్యకర్తలకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. బుదవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశపు మందిరంలో వైఎస్సార్ ముఖ్య శ్రేణులు, నాయకులు, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచిలు, వార్డుమెంబర్లు, ఎంపీటీసీలు, కన్లమర్లు, గహసారధులు చింతల అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం 2019లో అధికారం చేపట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు మేనిఫెస్టోలో చెప్పిన సంక్షేమ పథకాలు అన్నింటిని 99.9 శాతం అమలు పరిచిందని తెలిపారు.కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలును అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలు గుండెల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిరకాల స్థాయిగా నిలిచారని దేశంలోనే నెంబరు వన్ సీఎంగా ఎదిగారని ఆయన కొనియాడారు. 2024లో జరగనున్న ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయదుందుభీ మోగించి మళ్లీ అధికారం చేపట్టేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఉద్భోధించారు. ప్రతి ఇంటికి కలిసి జగనన్న సంక్షేమ పథకాలు ఇప్పటికే దాదాపు అందాయని మరిన్ని సంక్షేమ పథకాలు కూడా ప్రవేశపెడుతున్నారని ప్రజలకు వివరించాలని తెలిపారు. సుపరిపాలన అందించేది ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాబు బూటపు మాటలు ప్రజలు నమ్మరు

### - మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట, నవంబర్ 29ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బూటకపు హామీలు, మాటలు ప్రజలు నమ్మరని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఎర్రబల్లి సచివాలయంలో వారు రఘురామిరెడ్డి అధ్యక్షతన కళావతి ఆధ్వర్యంలో జరిగిన మళ్లి ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలని జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేమేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ముందే జగనన్న ఇచ్చిన హామీలు మేనిఫెస్టోను దాదాపు 98 శాతం పూర్తి చేసి నెరవేర్చారన్నారు. రాజంపేట నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా నిధులు 215 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీఅన్నదమ్ముడుగా, ప్రనతి ఒక్క కుటుంబానికి కొడుకుగా వ్యవహరించి అందరి బాధలు తెలుసుకొని తీర్చిన ఆపద్బాంధువుడు లాంటి ముఖ్యమంత్రి జగనన్ననేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కృష్ణారావు యాదవ్, జె.సి.ఎస్. కన్వీనర్ వడ్డే రమణ, వార్డు కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్, నవీన్‌శెట్టి, చంద్రశేఖర్‌రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ వడ్డే శ్రీనులతో వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో

# క్రీడా రంగానికి పెద్ద పీట.

:: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష:::

కడప నవంబరు 29:- రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేయడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ స్టేడియం నందు గ్యాలరీ నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నో విప్లవాత్మక మార్పులు క్రీడారంగంలో తీసుకురావడం జరిగిందని అన్నారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.తొలుత మున్సిపల్ స్టేడియం నందు 2 కోట్ల డి ఎం ఎఫ్ అంచనా నిధులతో 50 మీటర్ల గ్యాలరీ నిర్మాణానికి భూమి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ భాష చేతుల మీదుగా భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ భాష తోపాటు నగర మేయర్ కె.సురేష్ బాబు, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, ఇతర కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, మల్లికార్జున, నాయకులు తోట కృష్ణ, హాయ్ మహేష్, ఏఈ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు కడపకు రానున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్

### - అమీన్‌పీర్ దర్గాలో ఉరుసులో పాల్గొననున్న సీఎం



కడప కార్పొరేషన్, నవంబరు 29, ప్రభాతవార్త:

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కడపకు రానున్నారు. కడపలో జరుగుతున్న అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవానికి హాజరుకానున్నారు. పెద్ద దర్గాలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసుల రక్షణ వలయాన్ని నెలకొల్పారు. పటిష్ట బందోబస్తు మధ్య కడప ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా రోడ్డు మార్గంలో పెద్ద దర్గాకు రానున్నారు. గురువారం ఉదయం తాడేపల్లి నివాసం నుంచి నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు సీఎం జగన్ చేరుకోనున్నారు. 10.30 గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి నంద్యాల జిల్లా ఓర్వకల్లుకు విమానంలో చేరుకుంటారు. 11.30 నుంచి అవుకు మండలంలోని మట్టేపల్లి గ్రామానికి చేరకుంటారు. అక్కడ ప్రజలతో ముచ్చటిస్తారు. అవుకు టన్నల్‌ను పరిశీలిస్తారు. అక్కడ ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారు. 12.15 తిరిగి మట్టేపల్లి హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ వైకాపా నాయకులను కలుస్తారు. మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరి కడప ఎయిర్‌పోర్టుకు 1.30కి చేరుకుంటారు. ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గం గుండా కడప నగరంలోని అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు. పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. 2.30 దర్గా నుంచి ఎయిర్‌పోర్టుకు బయలుదేరి వెళ్తారు. మధ్యాహ్నం 2.55 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి విజయవాడలోని గన్నవరం ఎయిర్‌పోర్టుకు 3.35 గంటలకు చేరుకోనున్నారు. ఎయిర్‌పోర్టు నఉంచి తాడేపల్లిలోని తన నివాసానికి సీఎం జగన్ సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు.

## పారిశ్రామిక రంగ అభివృద్ధికి పెద్దపీట

### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, నవంబరు 29, ప్రభాతవార్త: పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో రూ.15.92కోట్ల అంచనాతో 89.72 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న నూతన పారిశ్రామిక వాడకు బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, డీఆర్వో సత్యనారాయణ, జిల్లా పరిశ్రమలశాఖ ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ జయలక్ష్మి, ఏపీఐఐసీ మేనేజర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్ ప్రోత్సాహంలో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి జిల్లా ఆర్థిక



అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవికి బెయిల్ మంజూరు

పులివెందుల, నవంబర్ 29, ప్రభాతవార్త ః పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డికి జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కొన్నిరోజుల క్రితం వల్లూరు పోలీసులు బీటెక్ రవిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం ఆయనకు రిమాండ్ విధించింది. బుధవారం ఈయనకు బెయిల్ మంజూరైంది. ఈయనకు బెయిల్ మంజూరు కావడంతో న్యాయం గెలిచిందంటూ తెలుగు తమ్ముళ్ల సంబరాలు జరుపుకున్నారు.





## సీఎం పర్యటన నేపథ్యంలోసమర్థవంతంగా బందోబస్తు విధులు చేపట్టండి

- బందోబస్తు విజయవంతమయ్యేలా సమిష్టిగా కృషి చేయండి
- పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ దిశా నిర్దేశం

కడప క్రైం, నవంబరు 29, ప్రభాతవార్త: ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కడప పెద్ద దర్గా పర్యటన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో స్తానిక పోలీసు పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

- ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి
- పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండేటట్లు చూడాలి
- జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ వి.విజయ్ రామరాజులి



కడప, నవంబర్ 29:-ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సెక్టోరియల్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ తో కలిసి వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లు మరియు పోలీస్ సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. అబ్జర్వర్ లకు కూడా మీరే అన్ని వివరాలు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతంసెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగునీరు మరుగుదొడ్లు, వెబ్ క్యాసిటింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలు ఉన్నాయి లేవని పరిశీలించి ఆ రిపోర్టును కలెక్టర్ కార్యలయానికి అందజేయాలన్నారు.

### షోకాజు నోటీసుకు

# సమాధానాలు లేవు !



రాజంపేట, నవంబర్ 29ప్రభాతవార్త: పైస్థాయి అధికారుల నుంచి షోకాజు నోటీసులు, విచారణ కమిటీలతో విచారణలు జరిగితే వాటికి సంబంధించిన క్రిందిస్థాయి అధికారులకు చలిజ్వరాలు పుడతాయి. అయితే సమాజానికి పునాదులు వేసే విద్యాశాఖలో మాత్రం ఇలాంటివి లేకపోవడం అశ్చర్యకంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఎక్కడో కాదు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలంలోని విద్యాశాఖ అధికారిపై, స్థాయి అధికారుల మధ్య జరుగుతున్న విచారణ కమిటీ ఎంక్వైరీలుపై అధికారుల నుంచి వచ్చే షోకాజు నోటీసులు ఒకటేమిటి ఒక దానిపై ఒకటి వస్తున్నట్లే తెలుస్తుంది. అయితే పైస్థాయి అధికారుల నుంచి వచ్చిన విచారణలను మండల శాఖ అధికారి లెక్కబెట్టక పోవడమే కాకుండా అధికారిపై విచారణ చేయాలంటే వచ్చిన అధికారుల కమిటీ గడగడలాడుతున్నట్లు కూడా తెలుస్తుంది. గతంలో ఎంక్వైరీ చేసిన అధికారుల రిపోర్టును పైస్థాయి అధికారులు స్పందించి షోకాజు నోటీసు పంపినట్లు తెలిసింది. అయితే షోకాజుపై మండల స్థాయి అధికారి ఎలాంటి సమాధానం ఇవ్వనట్లు కూడా తెలుస్తుంది. ఈ నోటీసు సమయం ముగియడంతో పైస్థాయి అధికారి రెండవ నోటీసు పంపినట్లు కూడా తెలుస్తుంది. అయితే నోటీసు కూడా సమాధానం లేనట్లే తెలుస్తుంది. కమిటీ అధికారులు అధికారిపై విచారణకు వెళ్లమని ఆదేశాలిచ్చిన పైఅధికారులకు చెప్పుకోలేక విచారణకు వెళ్లలేక సతమతమవుతున్నట్లు తెలుస్తుంది. పైస్థాయి అధికారి కిందిస్థాయి అధికారికి అధికారిని రక్షించేందుకు


SHOW CAUSE NOTICE

వేస్తున్న ఎత్తుగడలో రోజురోజు విఫలమే అవుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై రెండు మూడు రోజులలో మండల శాఖ అధికారిపై చర్యలు ఉంటాయని జిల్లా అధికారులు చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - పులివెందులలో సహాయ ఉపకరణాలు పంపిణీ

పులివెందుల, నవంబర్ 29, ప్రభాతవార్త ః

దివ్యాంగుల సంక్షేమమ ప్రభుత్వ లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని అహోబిళాపురం పాఠశాలలో బుధవారం దివ్యాంగులకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా ఆడిప్ స్కీమ్‌లో భాగంగా అలింకో సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా కొంతమంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి దివ్యాంగులు పెద్ద ఎత్తున ఈ శిబిరానికి హాజరయ్యారు. సుమారు 700మందికి పైగా దివ్యాంగులకు రూ.50లక్షలకు పైగా విలువైన మోటారు బైకులు, డిజిటల్ శ్రవణ యంత్రాలు, అంధులకు స్క్రీన్ రీడర్, మొబైల్ స్మార్ట్‌ఫోన్లు, తదితర వాటిని అందించారు. దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభినందిస్తూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఏపీ దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.రఘునాథరెడ్డి, కడప జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు క్రిష్ణకిషోర్, శ్రీకాంత్, తదితరులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశులు, పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, పౌరసరఫరాల





కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు హాల్ కిషోర్, ఉలిమెళ్ల భాస్కర్‌రెడ్డి, కోడిరమణ, వికలాంగుల నాయకులు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె వెంకట సుబ్బయ్య, సునీల్, ప్రసాద్, తదితులు పాల్గొన్నారు.

## సంబేపల్లె హైస్కూలుకు ల్యాప్‌టాప్, మైక్‌సెట్ వితరణ



సంబేపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.60వేలు విలువ చేసే ల్యాప్‌టాప్, రూ.29వేలు విలువ చేసే మైక్‌సెట్‌లను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డికి ఎన్నారై భూషణం శశిభూషణ్‌రాజు బుధవారం ఉదయం పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దుశ్శాలువాలతో, పూలమాలలతో శశిభూషణ్‌రాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవోలు రమాదేవి, శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మదనపల్లి, రాయచోటికి విచ్చేసిన క్యాబినెట్ హోదా కలిగిన ఏపీ సీఎం క్రైస్తవ సలహాదారు



బి.కొత్తకోట, నవంబరు 29, ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న క్రైస్తవ సంఘాలకు, చర్చి పాస్టర్లకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఆరు నియోజకవర్గాల్లో క్రైస్తవులకు సమాధుల స్థలాలు కేటాయించాలని ఇళ్లు లేని క్రైస్తవ పాస్టర్లకు ఇళ్లు కేటాయించాలని మూడో విడత గౌరవ వేతనం దరఖాస్తులకు ఎటువంటి ఇబ్బందులు పాస్టర్లకు కలగకుండా అధికారులకు ఆదేశించారు. మదనపల్లిలో జరగబోవు క్రైస్తవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా క్రైస్తవ సలహాదారులు గౌరవ డా.పాదర్ ముద్దా బాలస్వామిని కోరారు. అలాగే పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## బసినికొండ పంచాయతీ 453 సర్వే నంబరులో 56 సెంట్లు కబ్జా

### - స్వామి చెరువు మునక ప్రాంతాన్ని కబ్జా దారుల నుంచి కాపాడాలి

### - సీపీఐ జైభీమ్ భారత్ పార్టీ



### నాయకులు మురళీ, భాస్కర్

బి.కొత్తకోట, నవంబరు 29, ప్రభాతవార్త: బసినికొండ పంచాయతీ బైపాస్ రోడ్డు పక్కన 453 సర్వే నంబరులో 56 సెంట్లు చెరువు మునక స్థలాన్ని కొంత మంది భూ కబ్జాదారులు చదును చేస్తున్నారని స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవోలు స్పందించి ఈ భూమిని కాపాడాలని భూ కబ్జాదారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ, జైభీమ్ భారత్ పార్టీ నాయకులు మురళీ, కోనా భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు పక్కన 453 సర్వే నంబరులో చెరువు మునగడ ప్రాంత వంక పోరంబోకును కొంత మంది భూ కబ్జాదారులు రాజకీయ నాయకుల అండను చూసుకొని చెరువు మునక ప్రాంతాన్ని చదును చేస్తున్నారన్నారు. ఆ ప్రాంతంలో వ్యవసాయ రైతులు చదును చేస్తున్న వారిని ఎవరు మీరు ఎందుకు చదును చేస్తున్నారి ఈ భూమి మీకు ఏమి సంబంధముందని ఇది చెరువు మునగడ ప్రాంతమని చదును చేయడానికి వీల్లేదని ప్రశ్నిస్తే వారు రైతులపై తిరగబడి మా వెనక పెద్ద వారున్నారని రేపు వారే వస్తారని బెదిరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ నాయకులు సూరి, దేవా రెడ్డి

## ఎయిడ్స్ వ్యాధి అవగాహనతోనే దూరం

వాల్మీకిపురం, నవంబరు 29 ప్రభాతవార్తః అవగాహనతోనే హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయవచ్చునని ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ లోకేష్ అన్నారు. బుధవారం స్థానిక గాంధీసర్కిల్‌లో ఐసీటీసీ సమగ్ర సలహా కేంద్రం , పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా వస్తుంది.రాకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అన్న అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ సంస్థ సభ్యులు లతాంజలి, అలివేలు, శ్రీలక్ష్మీ, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత మహిళా మార్టు ప్రథమ వార్షికోత్సవం

వాల్మీకిపురం, నవంబరు 29 ప్రభాతవార్తః వ్యాపార లావాదేవాల్లో పురుషులకంటే తామే ముందంజలో ఉన్నామని డ్వాక్రా మహిళలు నిరూపించుకుంటున్నారని జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డిలు అన్నారు. మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏడాది క్రితం వాల్మీకిపురంలో చేయూత మహిళా మార్టు ప్రారంభించి ఏడాది పూర్తైన సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సదస్సును ఏర్పాటుచేశారు. మహిళలు ను ఉద్దేశించి శివానందరెడ్డి మాట్లాడుతూ మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఏడాది కాలంలో మహిళలంతాఐక్యంగా ఉంటూ రూ.2.15కోట్లు వ్యాపారం జరిగిందని తద్వారా మార్టుకు రూ.9లక్షలు ఆదాయం లభించిందన్నారు. వచ్చిన లాభాన్ని సంఘాల్లోని సభ్యులందరికి డివిడెండ్ల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 36 మహిళా మార్టులు 5వ స్థానంలో ఉందన్నారు. నిత్యం రూ.66వేలు వ్యాపారం జరగడం సంతోషకరమన్నారు. రాబోవు రోజుల్లో మరింత కష్టపడి వంద శాతం ఫలితాలు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలోఎంపీడీఓ షబ్బీర్అహ్మద్, నాయకులు ఆనందరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ భాస్కర్, మదనమోహన్‌రెడ్డి, రాయుడు, ఏసీ రూతు, డీపీఎం వెంకటరమణ, ఉప సర్పంచి కేశవరెడ్డి మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివద్ధి



కేవి.పల్లె, నవంబరు 29 ప్రభాతవార్తః మండలంలోని వగళ్లలో బుధవారం రైతు భరోసా కేంద్రంలో జరిగిన వై నీడ్స్ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివద్ధి జరుగుతుందని వగళ్ల సర్పంచి రెడ్డికాంతమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో నెడ్‌క్యాబ్ డైరెక్టర్ సుగుణమ్మ, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, సచివాలయం కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు జయరామచంద్రయ్య, తాతయ్య, అగ్రికల్చర్ డైరెక్టర్ పరుశురాం, దిగువ వగళ్ల శ్రీనివాసులురెడ్డివిజయకుమార్‌రెడ్డి, బాలకష్ణ, పంచాయతీ కార్యదర్శి లిపికారెడ్డి, గ్రామస్తులు వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలో 11 మంది విద్యార్థులు ఎంపిక



పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్తః స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోబుధవారం జవహర్‌నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈమేళాలో హేటరో ఫార్మాకంపెనీ, ఆగ్రోస్ కంపెనీలు పాల్గొన్నారు. ఈజాబ్‌మేళానుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు చక్కని ఉపాధి అవకాశాలను కూడా విద్యార్థులకు చేరువ చేస్తుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు డిగ్రీ మూడు సంవత్సరాలలో సమర్థవంతమైన ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా అత్యుత్తమమైన కంపెనీలలో ఉత్తమ వేతనాలతో ఉద్యోగాలను పొందవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈజాబ్ మేలాలో కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు కంపెనీలకి ఎంపికైయ్యారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, జవహర్ నాలెడ్జ్ సెంటర్ డాక్టర్ రజని అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివద్ది పథంలో నడిపించాలి



పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్తః వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివద్ది పథంలో నడిపించాలని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పలు అభివద్ది కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలో సమావేశాన్ని ఏర్పాటుచేసి పలు అభివద్ది కార్యక్రమాలను చేపట్టాలో ప్రణాళికలు సిద్దం చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో మూగ జీవాలకు తాగునీటి సౌకర్యం, కనీస మౌళిక వసతులు కల్పనకు మార్కెట్ కమిటీ కషిచేయాలని పిలుపునిచ్చారు. గత మూడు నెలలుగా మార్కెట్ కమిటీ ఆదాయ ఖర్చులు, కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది.ఈసమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, వైస్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి తనయుడు యువనాయకులు పారిశ్రామిక వేత్త జీవి.రాకేష్‌రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వీరపునాయునిపల్లె, నవంబర్ 29, ప్రభాతవార్త వీరపునాయునిపల్లెలో నూతనం గా నిర్మించిన తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల మండల కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇదివరకు తహసీల్దారు, ఎంపీడీవో కార్యా లయాలు మండల కేంద్రానికి దూరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాలయాలు నిర్మించాలని ఆదేశించారు. ఈ మేరకు నూతన కార్యాలయాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథరెడ్డి, తహసీల్దారు, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన బస్సు ప్రమాదం




రాయచోటి, నవంబరు 29, ప్రభాతవార్త: రాయచోటి డిపో ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం కారణంతో వంగిమళ్ల బస్సుకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. దీంతో బస్సులోని ప్రయానికులు ఊపిరిపీల్చుకున్నారు. బస్సు అతి వేగంగా వెళ్తుండగా మార్గమధ్యలోని పాలన్నగారిపల్లె సమీపంలో జాయింట్ వీల్ కట్ అయ్యి జాతీయ రహదారి పక్కన నిలిచిపోయింది. ఏదైనా జరగరానిది జరిగి ఉంటే ఏంటి పరిస్థితి అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## జగనన్న ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు



పులివెందుల, నవంబర్ 29, ప్రభాతవార్త ః సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి సిఫార్సులు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఉలిమెళ్ల సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ పార్నపల్లె కిషక్షర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. - కొండాపురం ః కొండాపురం మండలంలోని చౌటపల్లెలో బుధవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా జెండాను వైకాపా నాయకులు ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు వి.జగదీశ్వర్‌రెడ్డి, లింగేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## షోకాజ్ ల పేరిటఉపాధ్యాయులను వేధించుట ఆపండి

### - ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 29, ప్రభాతవార్త :

చిన్నా చితకా విషయాలను కారణంగా చూపుతూ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తూ వేధించడం ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విద్యావ్యవస్థను అభివృద్ధి చేయడం మరచిపోయి ఉపాధ్యాయులను వేధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు .తనిఖీల పేరిట ఉపాధ్యాయులను నిత్యం భయబ్రాంతులకుగురిచేస్తూవారిని మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి విద్యా లక్ష్యాలు సాధించేలా ఆయన దృష్టి పెడితే మంచిదని సూచించారు.

## పోస్టల్ లో జీవిత బీమాఏజెంట్లకు నేడు ఇంటర్వ్యూలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త : స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో తపాలా జీవిత బీమా డైరెక్ట్ ఏజెంట్ల నియామకం కోసం 30న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తపాలా సూపరింటెండెంట్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై 18 నుంచి 50 ఏళ్ల వయసు గల నిరుద్యోగులు,స్వయం ఉపాధిగలవారు, అంగన్వాడీ వర్కర్లు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు తపాలా జీవిత బీమా డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ సెల్ నంబర్ 8498977463 సంప్రదించాలని కోరారు.

## ఉమ్మడి కడపజిల్లా ముస్లిం నాయకుల అవగాహనసదస్సు




ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త:

కడప నగరంలో బుధవారం ఉమ్మడి కడపజిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సులో నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రొద్దుటూరు నాయకులు జిలాన్ బాషా పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు ప్రసంగిస్తూ జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇస్లాంమిక్ బంక్ ఏర్పాటు చేయాలని, ముస్లిం మహిళలకు 33% మహిళా రీసర్వేషన్లలో ప్రాధన్యత కల్పించాలని, షాదీ తోఫా ఆంక్షలు తొలగించాలి, మరియు తొలగించిన వృధ్యాప్యపు పెన్షన్లను తిరిగి చెల్లించాలని సూచించారు.

## 20వ వార్డులో బాబు షూరిటీ



### - భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాత వార్త :

చంద్రబాబు తోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బుధవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ 23వ రోజు మునిసిపాలిటీ పరిధిలోని 20వవార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు స్థానిక నాయకులు ఆసం సురేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఏపిజీబి ద్వారా మెరుగైన సేవలు



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త :

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని బ్యాంక్ జనరల్ మేనేజర్ పడిగేట్ వార్ తెలిపారు. బుధవారం స్థానిక జార్జి క్లబ్ నందు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. తమ బ్యాంక్ రాష్ట్ర వ్యాప్తంగా 16 సరళ రుణ కేంద్రాలు ప్రారంభించనుండగా కడప, ప్రొద్దుటూరు లలో కూడా ఆ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. అనంతరం ఆ బ్యాంక్ ద్వారా 34 మంది ఖాతాదారులకు మంజూరైన 8 కోట్ల రుణాలు ఖాతాదారులకు అందజేశారు.

## తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం



కడప వైద్యవిభాం, నవంబరు 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరమని ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్‌లు అన్నారు. బుధవారం బండి జకరయ్య ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలోమాట్లాడుతూ ఎన్ని అవరోధాలు ఏర్పడినా ప్రజల మనోభావాలకు అనుగునంగా సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని తెలిసినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. మతోన్మాద ఎంఐఎం, బీజేపీలతో బీఆర్ఎస్ పార్టీ అధికారం కైవసం చేసుకోవడానికి చూస్తోందని కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరమని పేర్కొన్నారు. కార్మిక, కర్షకుల జీవన విధానం మెరుగుపరచడంతో పాటు విద్యార్థి యువజనుల ఉపాధి మెరుగుపరస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్రష మాలమహానాడు 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం..



కడప వైద్యవిభాగం, నవంబరు 29, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర మాల మహానాడు 12వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు ప్రెసిడెంట్ విజయశేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం సి.కె.దిన్నె మండలం ఆజాద్‌నగర్‌లోని బృందా వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఏపీ రాష్ట్ర ప్రెసిడెంట్ విజయశేఖర్ వర్గం ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మణి, మైనార్టీ అధ్యక్షులు మస్తాన్, బృందా వృద్ధాశ్రమం ఫౌండర్ బాలసుబ్బయ్య, సుబ్రమణ్యం, అభిమానులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా వృద్దులకు కల్లూరు బాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

కడప వైద్యవిభాం, నవంబరు 29, ప్రభాతవార్త: కార్తీక మాసం సందర్భంగా కీర్తి శేషులు కల్లూరు చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సాహిత్య సామాజిక సేవా తత్పరుడు మానవతా సంస్థ సభ్యుడు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు లయన్ కల్లూరు బాల ఎల్లారెడ్డి కడప సబ్ జైలు వద్ద ఉన్న చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వృద్దులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉప విద్యాశాఖాధికారి నాగమునిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఎస్ఆర్ఐటీలో గెస్ట్ లెక్చర్

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 29, ప్రభాతవార్త: సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జేఎన్‌టి యూఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అనంతపురం కోఆర్డినేటర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఎ.పి.శివకుమాం (ప్రొఫెసర్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్)చే ఇంజినీరింగ్ టెక్నాలజీస్ ఇన్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై బీటెక్ 3వ సంవత్సరం, 4వ సంవత్సరం అన్ని బ్రాంచిల విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ ఇప్పించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. గెస్ట్ లెక్చర్‌లో భాగంగా డా.ఏపీ శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ1 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్లేస్‌మెంట్స్, కెరీర్ గైడెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీల గురించి వివరించారు. సీఎస్ఈ హెచ్ఓడీ డా.సుబ్బారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంటర్వ్యూలను ఎదుర్కొనడానికి ఈ అంశాలు అన్ని ఉపయోగపడతాయన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి ఇలాంటి గెస్ట్ లెక్చర్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## డిసెంబరు 2న శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: మండలంలోని కుర్నూతల గ్రామం దేవలంపల్లిలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి 9వ కార్తీక బ్రహ్మోత్సవాలు డిసెంబరు 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారులు తెలిపారు. శనివారం గణపతి పూజతో ప్రారంభమై 3న ప్రాత:కాల పూజ, నవగ్రహ మూలవిరాట్ క్షేత్ర పూజ, వేద పారాయణం, హోమాలు పంచసూక్త పారాయణం తదితర పూజా కార్యక్రమాలు జరుగుతా యని 5న మహా విష్ణు, చక్ర స్నానం, 6న ఉత్సవమూర్తులకు అలంకార హోమం జరుగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.



## ఉపాధి కూలీలకు 150 పని దినాలు కల్పించాలి

### - డ్వామా పీడీ మద్దిలేటి, ఎంపీపీ సుదర్వన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: కరవు మండలం నేపథ్యంలో మండలంలోని ఉపాధి కూలీలకు 150 పని దినాలను కల్పించాలని డ్వామా పీడీ మద్దిలేటి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 18వ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఉపాధి కూలీకి పనులు కల్పించాలని కరవు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించిన లక్కిరెడ్డిపల్లె మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 50 పని దినాలు అదనంగా కల్పించడం జరుగుతుందని క్షేత్రస్థాయి సిబ్బంది కూలీలకు పనులు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచాలన్నారు. డిసెంబరు మొదలుకొని మార్చి వరకు గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే అవకాశాన్ని తీసుకోవాలన్నారు. రైతులకు సంబంధించి మామిడి మొక్కలు నాటుకున్న వారికి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని మండలంలోని రైతులకు, ఉపాధి కూలీలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి క్లస్టర్ ఏపీడీ రవికుమార్, ఎంపీడీవో వెంకటరామన్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఉపాధి హామీ అంబుడ్స్‌మెన్ శివప్రసాద్, ఎస్ఆర్‌పీ భాస్కర్, ఏపీవో పెంచలయ్య, ఈసీ వెంకటపతి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ ఆనంద్, విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుజాబితాను సరిచూసుకో ండి

### కొత్తఓటర్లుగా నమోదుచేసుకోండి

పెద్దమండ్యం నవంబర్ 29 ప్రభాతవార్త

భారతఎన్నికల సంఘంవారి ఆదేశాలమేరకు ఓటరుజాబితా సంక్షిప్త సవరణ2024లో బాగంగా డిసెంబర్ 2వతేది,3వతేదీలలో శనిఆదివారాల్లో మీపరిధిలోని పోలింగ్‌కేంద్రాలవద్ద బూత్‌లెవల్ అధికారి ఓటరుజాబితా అందుబాటులోఉంటుంది.కావునమీఓటుందా,లేదాసరిచూసుకుని తప్పుఒప్పులను మార్పులుచేర్పులు చేసుకోవాలింసందిగా తాసీల్దార్ రాముఒకప్రకటనలో తెలిపారు.కొత్తఓటర్లుపేరునమోదు చేసుకోవడానికి 2024వతేదీ నాటికి18సంవత్సరాలునిండినవారు ఫారం6ను భర్తీచేసిపుట్టినతేదీదృవీకరణపత్రం, ఆధార్‌కార్డులనుఅందించిఅర్హులౌన యువతీయువకులు ఓటరుజాబితాలో పేర్లనునమోదు చేసుకోవాలని కోరారు.ఈఅవకాశాన్నిమండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## నిరుపేదల అభివద్ది తెదేపా తోనే సాధ్యం



వాల్మీకిపురం, నవంబరు 29 ప్రభాతవార్తః నిరుపేదల అభివద్ది తెదేపా తోనే సాధ్యమని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అదికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, మండల తెదేపా అధ్యక్షులు గుర్రం మల్లికార్జునరెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోనికొత్తపేట వీధి, జెట్టిపాళెం, తదితర ప్రాంతాల్లో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెదేపా నాయకులుతో కలిసి వారు నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపినీ చేసి సూపర్‌సిక్సు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమ ప్రభుత్వం రావాలంటే అది తెదేపాతోనే సాధ్యమన్నారు .రాష్ట్రంలో అభివద్ది కంటే అన్యాయాలు, అరాచకాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని , వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలతో పాటు పల్లెల్లో సైతం అక్రమ కేసులుతో ప్రజలు ఎవ్వరు ప్రశాంతంగా బతికే పరిస్థితి లేదన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు గాంధీపేట రమణ, కువైట్ సయ్యద్, పీవీ, చంద్రమౌళి, సయ్యద్‌బాషా, రెడ్డిరమేష్, రామకష్ణ, ఆనంద, డిష్ బ్రదర్సు, రమేష్‌రెడ్డి, అనీఫ్, మురళి, ఆదినారాయణ, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆద్య మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన



ఓబులవారిపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం మంగంపేటలో ఏపీఎండీసీ నిధులతో నిర్వహిస్తున్న ఏపీ ఎండీసీ ఆసుపత్రిలో బుధవారం ఆద్య మెడికల్ సర్వీస్ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని అనుభవజ్ఞులైన వైద్యులతో మేనేజర్ చిన్‌రెడ్డి అశోక్‌రెడ్డి, మెడికల్ క్యాంప్ నిర్వహించారు. జ్వరం, కీళ్లనొప్పులు, ముక్కు, చెవి తదితర వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి 110 మందికి పైగా రోగులు హాజరై వైద్య చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్‌రావు, గణేష్, సుమలత, అభిలాష్, అసిస్టెంట్ మేనేజర్ దిలీప్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ పెంచలయ్య, వైద్య సిబ్బంది, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగనన్నను మర్యాదపూర్వకంగా కలిసిన

### ఏపీ ఎస్సీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం



ఓబులవారిపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం విజయవాడలో ఏపీ ఎస్సీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి దళితుల సమస్యలను తెలియజేశారు. అన్ని విధాలా దళితులకు సంబంధించిన నిధులు వారి అభివృద్ధి సహకరించాలని ఆయన వివరించారు. అలాగే దళితుల ఐక్యతను విడదీయకుండా దళితుల ఓట్లను చేర్చకుండా ఉండేందుకు సహకరించాలని ఆయన కోరారని తెలిపారు.

## కంప్యూటర్ ఇంక్రిమెంట్ అందరికీ అందే వరకు ధర్నా

### - విశ్రాంత మేనేజర్ రామచంద్రయ్య నాయుడు

రాజంపేట,



నవంబరు 29, ప్రభాతవార్త: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులకు కంప్యూటర్ ఇంక్రిమెంట్ అందజేయాలని లేనిపక్షంలో దీనిని మంజూరు చేసే వరకు ధర్నాలు చేస్తామని బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల తరుపున విశ్రాంత మేనేజర్ రామచంద్రయ్య నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీజీబీ విశ్రాంత ఉద్యోగులు రాజంపేట రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకు ఛైర్మన్ కార్మిక వ్యతిరేక చర్యలకు విశ్రాంత ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా కార్యాలయం వద్ద నిరసనలు చేస్తున్నామన్నారు. 1993 నవంబరు నుంచి అమలు పరచాల్సిన కంప్యూటర్ ఇంక్రిమెంట్లను కొంత మందికి అమలు పరిచి 2018 వరకు సర్వీస్‌లో ఉన్న వారికి మాత్రమే అమలు పరచారన్నారు. అంతకు ముందు రిటైర్ అయిన వారికి మొండి చెయ్యి చూపారన్నారు. కంప్యూటర్ ఇంక్రిమెంటు రిటైర్డ్ ఉద్యోగులందరికీ అందే వరకు పోరాడతామన్నారు. ఉమ్మడి ఐదు జిల్లాలోని 8 ప్రాంతీయ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసి అనంతరం రీజనల్ మేనేజర్లకు వినతిపత్రం అందజేశారు.

# టీడీపీలోకి పలువురు చేరికలు..



కడప వైద్యవిభాగం, నవంబరు 29, ప్రభాతవార్త: వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో తమ పార్టీ అధినేత చంద్రబాబు పాలన తీరుకు ఆకర్శితులై ప్రజలు టీడీపీలోకి వసల వస్తున్నారని ఈ సందర్భంగా వారిని స్వాగతిస్తున్నామని తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు. కడప నగరం 44వ డివిజన్‌లో స్థానిక నేతలు పార్వతి, రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పలువురు టీడీపీవో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు బాబు, చక్రి, శివ, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వేంపల్లె, నవంబర్ 29, ప్రభాతవార్త : సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వేంపల్లె మండల కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. వేంపల్లెలోని 5వ సచివాలయంలో బుధవారం సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేంపల్లె 5వ సచివాలయం పరిధిలో రూ.34కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. వాలంటీర్లు, గృహ సారధులు ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి జరిగిన మేలును వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సోమశేఖర్‌రెడ్డి, ఏపీ హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఎంపీటీసీ హబీబుల్లా, వార్డు మెంబరు సురేంద్ర, బ్రహ్మం, సచివాలయ కన్వీనరు వెంకటరాజు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ఎస్సీ సెల్ కన్వీనరు జయరాములు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే బీసీల హక్కులను సాధించుకోగలం..



రాయచోటి, నవంబరు 29, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను చైతన్య పరచడమే తమ లక్ష్యమని ఏపీ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేశవ శంకర్‌రావు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఒక కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యూత్ అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్‌లను వీరబల్లి మండలం మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి రాయచోటి మండలం పెమ్మడిపల్లి సర్పంచ్ పల్లపు వాసుతో పాటు అన్నమయ్య జిల్లా గౌడ సంఘం డైరెక్టర్ హరినాథ్‌గౌడ్‌లు గౌరవ ప్రదంగా కలిసి శాలువాతో సత్కరించి పలు విషయాలను వారితో ముచ్చటించారు. బీసీ కుటుంబ సభ్యులు భవిష్యత్తు తరాలు బాగుండాలంటే మనందరం కూడా ఒకే నినాదంతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

## కేపీ ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

దువ్వూరు, నవంబరు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కేపీ ఉల్లి పంటను ఎక్కువగా సాగు చేస్తారని అందువల్ల మైదుకూరులో కేపీ ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేపీ ఉల్లి రైతులు స్థానిక శాసనసభ్యుడు రఘురామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగుబడి వచ్చిందని దీన్ని ఆసరా చేసుకొని ప్రైవేటు వ్యాపారులు ధరలు తగ్గించి దగా చేస్తున్నారన్నారు. విదేశాల్లో క్వింటాళు రూ.10వేలు ఉండగా ఇక్కడ కేవలం రూ.4వేలు ఉండడంతో రైతులు నిలువునా మోసపోతున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్క్‌ఫెడ్ ద్వారా, నాఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించండి

### - తహసీల్దార్ భాగ్యలత



కలికిరి, నవంబరు 29, ప్రభాతవార్త: ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని కలికిరి మండల తహసీల్దార్ భాగ్యలత బీఎల్ఓలకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దారు సయ్యద్ అహ్మద్‌తో పాటు బీఎల్ఓలు మరియు వీఆర్వోలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు భాగ్యలత మాట్లాడుతూ కలికిరి మండలంలో 18 సంవత్సరాలపై బడిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. ముఖ్యంగా కలికిరి మండల కేంద్రంలోని కళాశాలలో 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు అధికంగా ఉంటారని వారి వద్దకు వెళ్లి ఓటర్లను నమోదు చేయించాలన్నారు. కలికిరి పట్టణంలో శ్రీనివాస డిగ్రీ కళాశాలలో మరియు సీకాం డిగ్రీ కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు యాజమాన్యంతో అనుమతి ధ్రువీకరణ పత్రాలు సేకరించి ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. ఓటరు నమోదు కోసం వచ్చిన అప్లికేషన్లను పెండింగ్‌లో ఉంచరాదని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మెరుగైన అభివృద్దే పరిశ్రమల ప్రధాన లక్ష్యం - ఎమ్మెల్యే డా,సుధా



గోపవరం,నవంబర్ 29 ప్రభాతవార్త; మెరుగైన అభివృద్ధే పరిశ్రమల ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు.మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో రూ,1525.49 లక్షల వ్యయంతో నిర్మిచిన గోపవరం సెంచూరిన్ ప్లైవుడ్ ఫ్యాక్టరీని బుదవారం ఆమె ప్రారంబించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ వల్ల ఎంతో మంది నిరుధ్యోగులకు ఉపాది లబించిందన్నారు.అదే విదంగా పరిసర గ్రామాలకు చెందిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందంన్నారు.కడప కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అడా ఛైర్మన్ శింగసాని గురుమోహన్ మాట్లాడుతూ పరిసర గ్రామాల రైతులు ఆర్దికంగా అభివృద్ధి చెందే అవకాశం వచ్చిందన్నారు.ఇప్పటికే సెంచూరిన్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో పలు రాకాలైన అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయన్నారు.కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ జి,ప్రభాకర్‌రెడ్డి మట్లాడుతూ ఈ ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మింప చేయడం మండల ప్రజలకు వరం అన్నారు.మండల రైతులకు సంబందించిన భూముల ధర చుక్కల నంటిందన్నారు.కేవళం ఈ పరిశ్రమ వల్ల మండల రైతుల జీవితాలల్లో వెలుగు రేఖలు వచ్చాయన్నారు.తాడేపల్లె లోని సిఎం కార్యాలయం నుంచి మండలానికి సంబందించిన సెంచురిన్ ఫ్యాక్టరీని ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుకు ఇదే చివరి అవకాశం

### - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర



తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలోని బీఎల్ఓలు నూతన ఓటర్ల ఎంపిక చేయడంలో ఇదే చివరి అవకాశమని ప్రతి ఒక్కరూ ఇంటింటా సర్వేతో నూతన ఓటర్ల సర్వే పూర్తి చేయాలని ఎన్నికల ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర హెచ్చరించారు. బుధవారం ఆయన బీఎల్ఓలతో జరిగిన సమీక్షలో ఫారం-6 ద్వారా తొలగింపు, ఫారం-8 ద్వారా ఫొటోలు మార్పులు, చేరఉప్పులు, అడ్రస్‌లు ఇతర తప్పొప్పులు సరి చూడాలన్నారు. డిసెంబరు 2, 3 తేదీల్లో పోలింగ్ బూతుల వద్ద బీఎల్ఓలు హాజరై నూతన ఓటర్ల నమోదుతో పాటు ఫారం-7, 8 సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, మండలంలోని బీఎల్ఓలు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాల రథసారధిగా జగన్‌కు విజయ సంకేతం

### - మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర



తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: దేశంలోనే ప్రథమంగా సంక్షేమ ఫలాల రథసారధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఘన విజయం సాధించడం ఖాయమని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రేణుమాకులపల్లిలో ఆంధ్రాకు జగన్ మళ్లీ ఎందుకు కావాలని కార్యక్రమంనిర్వహించారు. ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ములకలచెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్రలు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధి చారిత్రాత్మకమని తంబళ్లపల్లె మరింత అభివృద్ధి కోసం తిరిగి వైకాపా ప్రభుత్వమే రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ అహ్మద్ అలీ, వాటర్‌షెడ్ ఛైర్మన్ ప్రకాష్‌రెడ్డి, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, వైకాపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



రామాపురం, నవంబరు 29, ప్రభాతవార్త: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, ఎంపీడీవో హైదర్‌వల్లి అన్నారు. మండలంలోని బండపల్లి, కుమ్మరపల్లె పంచాయతీలో విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను బుధవారం ఎంపీడీవో హైదర్‌వల్లీ ఆయా గ్రామాల సర్పంచులు రవికుమార్‌రెడ్డి, ఎం.భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రజలచే ఆయా గ్రామాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్, పీఎం ఆవాజ్ యోజన, ఆయుస్మాన్ భారత్, జీవన్ జ్యోతి తదితర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, ఎంపీడీవో హైదర్‌వల్లీ, ఏవో నాగమణి, ఈఓపీఆర్డీ ఉషారాణి, ఏవో నాగమని, వైద్యాధికారి వినోద్‌కుమార్, సీహెచ్ఓ అలేజర్, ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సీవీ సుబ్బారెడ్డి, సచివాలయం సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, గ్యాస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకం పైప్‌లైన్ స్టార్టర్ గేటు వాల్వ్‌ను ధ్వంసం చేసిన ఆకతాయిలు

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్, జడ్పీటీసీలు

రామాపురం, నవంబరు 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాత రామాపురంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రక్షిత మంచినీటి పథకానికి ఏర్పాటు చేసిన పైపులైను స్టార్టర్ గేటు వాల్వ్‌లను ధ్వంసం చేశారని ఆ గ్రామ సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణలు బుధవారం సాయంత్రం రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాస శర్మ తెలిపారు. నష్టం రూ.30వేలు వరకు ఉంటుందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## 14 మందికి పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే



దువ్వూరు, నవంబరు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామ పరిధిలో 14 మంది లబ్ధిదారులకు 20 ఎకరాలకు సంబంధించిన భూమి పట్టా పత్రాలలను స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బుధవారం అందజేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొత్తగా భూములు అసైన్‌మెంట్ అయ్యి భూమి లేని దళిత, బడుగు బలహీన వర్గాల పేదలకు వాటిపై సర్వహక్కులు కల్పించే భూ యజమాని హక్కు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేశామని వెంటనే పంటల సాగు చేయాలని తెలిపారు. ఎవరైనా డీకేటి పట్టాలు అమ్మినా, కొనినా నేరమన్నారు. అలాగే వీరికి జలకళ ద్వారా రైతులు ఎవరైనా ఉంటే నమోదు చేసుకొని వారికి బోరు, మోటార్లు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి,ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, వైకాపా నాయకులు హరినాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వీరారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబల్లెలో వై నీడ్స్ ఏపీ జగన్

### ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం



దువ్వూరు, నవంబరు 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రబల్లె గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్రారెడ్డి, కేసీఎస్ కన్వీనర్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో కేసీఎస్ ద్వారా పలు అభివృద్ధి పథకాలకు రూ.30కోట్లు అందజేశామన్నారు. సామాన్యులను కూడా లక్షాధికారులను చేసిన ఘనత సీఎందే అన్నారు. 28 రాష్ట్రాల్లో ఇటువంటి పథకాలు లేవని జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు గుర్తించి ఆయన్ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, చౌడూరు మదార్‌బీ, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబంపై దయ చూపిన జయచంద్రారెడ్డి



తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త: ఆర్థిక స్తోమత లేక ఈతి బాధలతో కొట్టుమిట్టాడుతున్న బాధిత కుటుంబాలను కుల, మత, బేధ భావాలు లేకుండా ఆదుకోవడం దాసిరిపల్లి జయచంద్రారెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. ఈ కోవలో ఓ దళిత కిడ్నీ వ్యాధిగ్రస్థునికి ఆర్థిక సాయం అందించి దళిత బంధుగా నిలవడం విశేషం. తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ దిగువపల్లి దళితవాడకు చెందిన ముక్కోళ్ల సుధాకర్ గత కొన్ని రోజులుగా క్నిడా పాడై పలు ఆసుపత్రుల్లో అప్పులు చేసి చికిత్సలు చేయించుకున్నారు. ఆ నిరుపేద తన కిడ్నీ వ్యాధి నయం చేసుకోవడానికి ఇప్పటికే సుమారు రూ.10లక్షలు ఖర్చు చేసి రిక్తహస్తాలతో మిగిలాడు. సుధాకర్ దీనస్థితిని స్థానిక నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన రూ.60వేలు ఆర్థిక సాయం అందించి తన దాతృత్వం చాటుకున్నారు. దాతలు సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం జయచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట తరుగు శివారెడ్డి, యుగంధర్‌రెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, బీటెక్ శివారెడ్డి, దాదం లోకనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎర్రంరెడ్డి శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓట్లు వేయండి

### - తెలంగాణ ఓటర్లకు విజ్ఞప్తి చేసిన శ్రీరాములు



కడప వైద్యవిభాగం, నవంబరు 29, ప్రభాతవార్త: నవంబరు 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలంగాణ ప్రజలకు కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రతి పౌరుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి తెలండగాణ వ్యాప్తంగా ఉన్న ఓటర్లు మార్పు కోరుకోవాలని సూచించారు. భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి

## ఘనంగా పూలే 133వ వర్ధంతి



కడప వైద్యవిభాగం, నవంబరు 29, ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు ఆద్వర్యంలో పూలే కాంస్య విగ్రహానికి పూలతో ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పూలే గొప్పదనాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజుతో పాటు గౌరవ సలహాదారులు గురు స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రం యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు సీఆర్ఐ సునీల్ జయంత్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు కల్లె సుధాకర్, నగర ఉపాధ్యక్షులు మల్లికార్జున యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, రంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని ఆర్థిక అసమానతలు తొలగించడమే జగన్ లక్ష్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 29 ప్రభాతవార్త సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించి వారికి గౌరవాన్ని చారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏడవ వార్డు 7, 8 సచివాలయ పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. అమ్మ ఒడి నాడు నేడు జగనన్న విద్యా దీవన వసతి దీవన పథకాలతో విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడన్నారు మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా డ్వాక్రా రుణమాఫీ వైయస్సార్ ఆసరా వైయస్సార్ చేయూత లాంటి పథకాలు అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. సంక్షేమంతో పాటు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలో మౌలిక వసతులు కల్పించేందుకు 100 కోట్లు నిధులు రక్షించామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ఒక్క ప్రొద్దుటూరు నియోజకవర్గానికే 13 14 కోట్లు జమ చేశారు అన్నారు సార్వత్రిక ఎన్నికలలో ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకుంటేనే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డిని ఎన్నుకొని నీ భవిష్యత్తు బంగారు బాట వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు అధ్యక్షురాలు కోనేటి సునంద కౌన్సిలర్ లు గుర్రం లావణ్య రాగుల శాంతి షేక్ కమల్ భాష సభ్యులు మల్లికార్జున యాదవ్ మరియు సచివాలయ సిబ్బంది కన్వీనర్లు గృహ సారథులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైదుకూరులో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం..



మైదుకూరు నవంబర్ 29, ప్రభాత వార్త, మైదుకూరు మునిసిపాలిటీ 4వ సచివాలయం పరిధిలోని 6,7వార్డులలో ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 6,7 వార్డులలో 22 కోట్ల రూపాయల లబ్ది దారులకు అందిందని అలాగే సచివాలయంఎదుట లబ్దిని చూపించే బోర్డును ఆవిష్కరించారు. 6,7 వార్డులలో సీఎం జగన్ అమలు చేస్తున్న అమ్మబడి పథకం కింద 1 కోటి 66 లక్షల రూపాయలు, వసతి దీవెన క్రింద 1 కోటి 9 లక్షల రూపాయలు నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లో వేశారు. చెప్పిన మాట ప్రకారం అవ్వ తాతలకు జనవరి 1వ తారీఖు నుండి 3వేల రూపాయలు అందచేయనున్నట్లు తెలిపారు. పెన్షన్ కోసం 6,7 వార్డులో అవ్వ, తాతలకు 3కోట్ల 61లక్షల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు.చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూపించి ఓట్లు అడిగే దమ్ము వైసిపి పార్టీకి మాత్రమే ఉందన్నారు.పేదవారి సంక్షేమ కోసం ఇస్తున్న డబ్బులను పప్పులు పంచినట్లు పంచుతున్నారని టిడిపి వాళ్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో కనీసం ఒక పేదవాడికైనా ఇల్లు కట్టించాడా అని ప్రశ్నించారు.పేదవారికోసం ఇల్లు కాదు సీఎం జగన్ గ్రామా, గ్రామాలె నిర్మిస్తున్నారన్నారు. చంద్రబాబు కాలంలో ప్రజలకు మంచి జరిగిందా లేక సీఎం జగన్ ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరిగిందా అని ప్రజలే గుర్తుంచు కోవాలని కోరారు.చంద్రబాబు నాయుడు ఇస్తున్న అబద్ధపు హామీలను ప్రజలు నమ్మరని రైతులకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడుదని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలో ప్రజలే ఆలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కేసి లింగన్న, చాపల షరీఫ్, 15వ వార్డు ఇన్చార్జి శ్రీను, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతులకు పెద్దపీట ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త రాష్ట్రంలోని రైతులకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉప్పరపల్లె, వెంకటరెడ్డిపల్లె, మాధవరంపోడు తదితర గ్రామాలకు చెందిన రైతులకు వైఎస్ఆర్ జలకళ ద్వారా మంజూరైన కిట్స్‌ను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో ఎటువంటి రాజీలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వంగా గుర్తింపు పొందాలని, ప్రతిరైతుకు సబ్సిడీలతో కూడిన విత్తనాలను, పరికరాలను అద్బుతంగా అందజేస్తున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలో రైతుల కొరకు పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వమని, రైతులను దృష్టిలో ఉంచుకుని రైతుభరోసా, పంటల నమూన కేంద్రాలు తదితర అంశాలను ఏర్పాటు చేయడంలో వైసిపి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, వెంకటరెడ్డి, ఎంపిటిసి మహేష్, వైఎస్ కరిముల్లా, రాజా, కొప్పల శంకరయ్య, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ళరూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త: ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆప్కాస్ గ్రీవెన్స్‌లో రా ష్ట్ర ఆప్కాస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఆప్కాస్ సంస్థ ఏర్పడక ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏజెన్సీల కింద పనిచేసేవారని, ఏజెన్సీల హయాంలో ఉద్యోగాలు కావాలంటే ముడుపులు చెల్లించుకొనేవారన్నారు. అంతేకాకుండా మరలా జీతాలు వచ్చినపు ్పడు కోత విధించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పొట్ట కొట్టేవారన్నారు. ప్రస్తుతం ఆప్కాస్ సంస్థ వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, ప్రతి ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ప్రతినెల జీతం క్రమం తప్పక అందుతోందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇంకా ఏమైనా సమస్యలుంటే మాకు తెలియ చేసినచో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రి డిడివో వెంకట నాగేంద్ర, మండల ఉపాధ్యక్షుడు సి. బాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపి చెన్ను రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ అర్బన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ





బద్వేలు అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త : బద్వేల్ అర్బన్ నూతన ఎస్సైగా యం. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పులివెందుల అర్బన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా బద్వేలు కు వచ్చారు .ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతలు పరీక్షించేందుకు కృషి చేస్తానని, అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. బద్వేల్ ప్రాంత ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా తాము కృషి చేస్తామన్నారు, బద్వేల్ పట్టణంలోని పలువురు, పోలీస్ సిబ్బంది, నాయకులు, ప్రజలు ఎస్సై సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు

**ఎమ్మెల్సీని కలిసిన ఎస్సై :** బద్వేల్ అర్బన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యం, సత్యనారాయణ బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.

## అయ్యప్ప ఆలయానికి గ్రానైట్ నేతకు సత్కారం



రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త రాజంపేట పట్టణం జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయంలో నూతనంగా గ్రానైట్ పరిచేందుకు పెనగలూరు మండలం భజరంగ్‌దళ్ నేత తురక వెంకటసుబ్బయ్య ముందుకు వచ్చారు. భక్తులు పూజ చేసే మధ్యరంగంలో గ్రానైట్‌కు ఎంత ఖర్చు అయినా పనులు చేపించేందుకు ఆలయ ధర్మకర్తల మండలికి తెలియజేశారు. అంతేగాకుండా ఆలయంలో పెయింటింగ్ కూడా చేయిస్తానని వెంకటసుబ్బయ్య ముందుకు వచ్చారు. శబరిమల వెళ్లేందుకు ఇరుముడి ఆలయంలో కట్టుకున్న వెంకటసుబ్బయ్యను ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పాల ప్రకాష్, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారి దాము ఆచారి, ఆలయ గురుస్వామి సత్యనారాయణ, ఉప కార్యదర్శి కొత్తపల్లె నాగరాజు, ఆలయ పురోహితుడు కాళీచరణ్, ఆదినారాయణలు దుశ్శాలువతో సన్మానించారు.

# వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు రక్తదానం



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త రైల్వేకోడూరు పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణవర్మ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణవర్మ మాట్లాడుతూ రక్తదానం ఎంతో ముఖ్యమైన కార్యమని, బతుకుజీవుడుతో కొట్టుమిట్టాడే సందర్భంలో రక్తదానం ఎంతో గొప్ప విషయమని తమ కళాశాల విద్యార్థులతో పాటు సిబ్బంది కూడా రక్తదానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

## టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 29 ప్రభాతవార్త ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 38వ వార్డు శ్రీరామనగర్ మరియు ఆయన సతీమణి మౌనిక రెడ్డి సోదరి హరితారెడ్డిలు స్థానిక ఆరవ వార్డు డ్రైవర్ కొట్టాలలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారి "భవిష్యత్తుకు గ్యారంటీ" కలిగించేలా తెలుగుదేశం పార్టీ ముందస్తు మానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఇట్టే చౌడమ్మా, ఇట్టే సునీల్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనరెడ్డి విశ్వనాథరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, పొట్టి పాటి గంగాధర్, కృష్ణారెడ్డి, మోత్కూరు వెంకటసుబ్బయ్య, నరసింహులు, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, అంపావతిన సుబ్బరాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, మేరువ మూర్తి, పెన్నానగర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై యువత అవగాహన కలిగి ఉండాలిఎన్నికల అధికారి



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త రాష్ట్రంలోని ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు కళాశాలలో చదువుకుంటున్న 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దారు రామ్మోహన్ అన్నారు. ముఖ్యంగా భారత ఎన్నికల విభాగం ఏర్పాటు చేసిన సందర్భంలో యువకుల కోసం ఈ ఓటుహక్కు నమోదు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి సిద్ధేశ్వర, డిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సాయినగర్‌లో అంగరంగ వైభవంగా షిరిడీనాథుని వార్షికోత్సవ వేడుకలు



రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త రాజంపేట పట్టణం సాయినగర్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో బుధవారం 24వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గర్భగుడితో పాటు ఆలయం మొత్తం రంగు రంగుల పూలు, కేరళాలో సాంప్రదాయంగా అలంకరించే విధంగా అలంకరించారు. తెల్లవారుజామునే స్వామికి ఆలయ పురోహితుడు సత్యనారాయణ పంచామృతాభిషేకాలను నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటి సభ్యులు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెలే ్య మేడా మల్లికార్జునరెడ్డి, వైసిపి నేత ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు, నియోజకవర్గ నేత గంటా నరహరి, జనసేన నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాసరాజు తదితర నేతలు పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబా చిత్రపటాలను బహుకరించారు. రాత్రి విజ్వాన్ కట్టా నరసింహులు భగవద్గీతలోని కొన్ని అధ్యాయాలను ప్రవచించారు.

## నిందితులకు న్యాయం జరగాలన్న

# ప్రవీణ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

## మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్



ప్రొద్దుటూరు నవంబర్ 29 ప్రభాతవార్త గత అక్టోబర్ లో ప్రొద్దుటూరు నడిబొడ్డున టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అనుచరులు వైసిపి దళిత నేత బెనర్జీ పై హత్యాయత్నం చేసిన నిందితులు భరత్ కుమార్ రెడ్డి ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డిలకు న్యాయం జరగాలన్న ప్రవీణ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ పేర్కొన్నారు బుధవారం స్థానిక మండల కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ సంఘటనలో అయినా బాధితులకు న్యాయం జరగాలని కోరుకుంటారని కానీ ప్రవీణ్ రెడ్డి నిందితులకు న్యాయం జరగాలని కోరుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేగా రాచమల్లు రెండుసార్లు విజయం సాధించారని మూడవ సారి విజయం సాధించి ఫ్యాక్టరీ సాధించబోతున్నారని దోషం చెప్పారు కేవలం ప్రవీణ్ రెడ్డి తన ఉనికి కోసం ప్రొద్దుటూరులో అలజడలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తూ తన రాజకీయం పబ్బం గడుపుకోవడానికే తప్ప ప్రొద్దుటూరు ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. పట్టపగలు దళిత వ్యక్తి బెనర్జీపై భరత్ రెడ్డి దాడి చేశారని ఆధారాలతో ఉన్నా భరత్ రెడ్డి పై బెనర్జీనే దాడి చేశాడని రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడటం పై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సమాజానికి చేటు చేసే విధంగా కాకుండా సక్రమమైన మార్గంలో నడిచేలా చూసుకోవాలని నిందితుల కుటుంబ సభ్యులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో బాధితుడు బెనర్జీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



పుల్లంపేట, నవంబరు 29 ప్రభాతవార్త పుల్లంపేట మండలం వత్తలూరు గ్రామ సచివాలయంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను ఆ గ్రామ పంచాయతి ఉపసర్పంచ్ మూరి శంకర్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పంచాయతిల ప్రజల్లోకి తీసుకుపోయి విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతిలో 2019 నుంచి 2023 వరకు 4 సంవత్సరాల కాలంలో డిబిటి ద్వారా 21.19 కోట్ల రూపాయలు, నాన్ డిబిటి ద్వారా 2.94 కోట్ల రూపాయలు, మొత్తం కలిపి 28 కోట్ల రూపాయలతో గ్రామంలోని అన్ని పథకాలకు సంబంధించి ప్రతి ఇంటికి ఈ పథకం ద్వారా పొందిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, విఆర్ఓ నవీన్, వాలంటీర్‌లు గాడి ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు వెరిఫికేషన్ పక్కాగా జరుపుతున్నాం

## ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి

## ఓట్ల తొలగింపు కోరిన వారి సమాచారం అడిగిన టిడిపి



రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త రాజంపేట నియోజకవర ్గంలో ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ పక్కాగా జరుగుతుందని ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజకీయ పక్షాల నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 65 శాతం వెరిఫికేషన్ జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌ఛార్జి చెంగల్‌రాయుడు మాట్లాడుతూ టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు పక్కాగా స్కెచ్ వేసినట్లు తమకు సమాచారం ఉందని ఆర్‌డిఓకు చెప్పారు. ఫాం-7 ద్వారా ఓట్లు తొలగించేందుకు అభ్యంతరాలు ఇచ్చిన వారి సమాచారం ఇవ్వాలని అడిగారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, రాజకీయపక్షాల నేతలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



పుల్లంపేట, నవంబరు 29 ప్రభాతవార్త పుల్లంపేట మండలం కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం బాల్య వివాహాల నిషేధ చట్టం 2006పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ శాఖ మండల సూపర్‌వైజర్ మణెమ్మ తెలిపారు. ఈ సందర ్భంగా మణెమ్మ మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి అవగాహన కల్పించారు. తహహశిల్దారు నరసింహకుమార్ మాట్లాడుతూ పిల్లలు ముందు చూపుతో ఉండాలి. మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినప్పుడు తల్లిదండ్రులకు కాని, ఉపాధ్యాయులకు కాని తెలియజేయాలన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో, గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ఐసిడిఎస్ అధికారులకు కాని, లేదా 1098 నంబరుకు కాని కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ బాల్య వివాహ నిషేధ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు నిర్మల, జయలక్ష్మీ, ఎంఇఒలు, కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ రూత్‌మేరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో జన ప్రపంచం

## - యువత, మహిళలు పెద్ద సంఖ్యలో మద్దతు



కడప వైద్యవిభాగం, నవంబరు 29, ప్రభాతవార్త: లోకేష్ పాదయాత్రలో జన ప్రభంజనం వెల్లువెత్తుతోందని మహిళలు, యువత పెద్ద సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం 32వ డివిజన్‌లో మట్టి పెద్దపులి వీధి నుంచి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ చేసి వైకాపా అరాచకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, పిచ్చయ్య, గౌస్, దేరంగుల శివ, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, ఇలియాస్, బాబు, గంధం లక్ష్మణుడు, చిప్పగిరి శ్రీనివాసులు, దండు మత్తయ్య, నగేష్, మురళీమోహన్‌రెడ్డి, కరీముల్లా, మహిళా నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, అరుణ, మల్లేశ్వరి, ఉమాదేవి, నిర్మల, అమరావతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

===========

## అన్నివర్గాలకు న్యాయం చేసిన ఏకైక సిఎం జగన్

## ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎర్రబల్లె సచివాలయంలో జగనన్నే ఎందుకు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నీ నెరవేర్చామని, అందుకే ప్రజల ముందుకు ధైర ్యంగా వచ్చి చెప్పగలుగుతున్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ పంపిన కిట్‌లను గృహసారథులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబల్లె వార్డు కౌన్సిలర్ చప్పిడి రఘురామిరెడ్డి కళావతి, పసుపులేటి సుధాకర్, రాజంపేట పార్టీ పట్టణ అధ్యక్షుడు కృష్ణారావు, పట్టణ జెసిఎస్ కన్వీనర్ కెవి రమణ, కౌన్సిలర్లు సనిశెట్టి నవీన్, కటారు చంద్రశేఖర్‌రెడ్డి, వడ్డే శ్రీను తదితరులు పాల్గొన్నారు.